



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మార్చి 7, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## 16 ఏళ్లు రిలేషన్‌లో ఉండి రేప్ అంటే ఎలా?

**అత్యాచారం కేసును తోసిపుచ్చిన సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ: ఏకంగా 16 సంవత్సరాలు ఒక వ్యక్తితో సంబంధం నెరిపి ఇప్పుడు రేప్ కేసు పెడితే ఎలా? అని సుప్రీంకోర్టు ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై అభ్యంతరం వ్యక్తంచేసింది. పెళ్లిచేసుకుంటానని నమ్మించి రేప్ చేశాడని ఒక మహిళ దాఖలుచేసిన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టేసింది. మహిళ చేసిన ఆరోపణల్లో నిజం లేదని కోర్టు అభిప్రాయపడింది. పెళ్లిచేసుకుంటానని చెప్పి మోసం చేసి సంబంధం పెట్టుకుంటే దానిని రేప్‌గా భావించలేం. మహిళ సమ్మతి లేదని నిరూపణ అయితేనే రేప్‌గా పరిగణిస్తాం. ఈ కేసులో సమ్మతి లేదు అని చెప్పలేం. ఎందుకంటే ఉన్నత విద్యార్హతలున్న, పరిణతి సాధించిన చదువుకున్న మహిళ.. ఒక వ్యక్తి పెళ్లిచేసుకుంటానని నమ్మిస్తే 16 ఏళ్లపాటు అతడిని అలాగే నమ్మడం అనేది అసంభవం. 16 ఏళ్లపాటు తనపై లైంగికదాడిని ఆ మహిళ భరించిందంటే నమ్మశక్యంగా లేదు. సుదీర్ఘకాలాన్ని చూస్తుంటే లైంగిక సంబంధం అనేది పరస్పర సమ్మతితో కొనసాగినట్లు స్పష్టమవుతోంది. ఇన్నేళ్ల శారీరక సంబంధం తర్వాత ఇప్పుడొచ్చి అత్యాచారం చేశాడంటూ కేసు పెట్టడం సరికాదు. 16 ఏళ్ల కాలం అనేది 'బలవంతంగా లైంగిక దోపిడీచేశాడు. శారీరక సంబంధం కోసం వంచించాడు' అనే వాదనలను బలం చేకూర్చడంలేదు. పెళ్లిచేసుకుంటానని అతను మాటిస్తే ఇన్నేళ్లలో ఆమెకు ఒక్కసారైనా అనుమానంరాకపోవడం విచిత్రం. అతను వేరే మహిళను పెళ్లిచేసుకున్న తర్వాతే ఈ మహిళ తొలిసారిగా పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఈ 16 సంవత్సరాల్లో వీళ్లు ఒకే చోట సహజీవనం చేశారు. ఈ కేసు పూర్తిగా ప్రేమ/సహజీవనానికి సంబంధించిన అంశం. ఇందులో అత్యాచారం అనే కోణానికి తావులేదు. మహిళ చేస్తున్న ఆరోపణలకు బలం చేకూర్చే సాక్ష్యాధారాలు లేవు. ఇలాంటి సందర్భంలో ఇంకా అతనిపై నేర విచారణ కొనసాగించడం చట్టప్రకారం సబబు కాదు" అంటూ సుప్రీంకోర్టు ఈ కేసును కొట్టేసింది.

# బీసీలకు 42% కోటా

- ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదం
- ఎస్సీ కులాల వర్గీకరణ బిల్లుకు కూడా గ్రీన్‌సిగ్నల్
- కోర్ అర్బన్ ఏరియాగా ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం
- అక్కడి నుంచి ట్రిపుల్ ఆర్‌కి 2 కి.మీ. వరకు ఫ్యూచర్ సిటీ ఏరియా
- మిగిలిన ప్రాంతం అంతా గ్రామీణ తెలంగాణ
- 10,954 రెవెన్యూ గ్రామాలకు మళ్లీ గ్రామ పరిపాలన అధికారులు
- కేబినెట్ భేటీ వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం



హైదరాబాద్: ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లును రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. స్థానిక సంస్థల్లో, విద్యారంగంలో, ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే మరో ముసాయిదా బిల్లుకు కూడా ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుదీర్ఘంగా సమావేశమైన రాష్ట్ర కేబినెట్ ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశానంతరం రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరాలు విలేకరులకు వెల్లడించారు.

**చిక్కులు తలెత్తకుండా ఎస్సీ వర్గీకరణ బిల్లు**

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీల వర్గీకరణ చేపట్టడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ గత నెల 3న సమర్పించిన తొలి విడత సిఫారసులపై వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయని పొంగులేటి

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ గురువారం ఉదయం ఓ సందేశం విడుదల చేశారాయన. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదించి గెలిపించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు. కొత్తగా ఎన్నికైన మా అభ్యర్థులకు అభినందనలు. గొప్ప శ్రద్ధతో పని చేసిన పార్టీ కార్యకర్తలను చూసి నేను గర్విస్తున్నా" అని ఎక్స్ పోస్టులో సందేశం ఉంచారాయన.



## ట్రంప్‌కు కొత్త ట్విస్ట్.. వలసదారుల కోసం ఇంత ఖర్చు పెట్టారా?

## భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు: నిర్మలా సీతారామన్



**అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్**

**భారత్ ఎగుమతులను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి**

**మనం వినియోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామన్న ఆర్థికమంత్రి**

## త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్టు ఇస్తాం

**ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై శ్రీధర్ బాబు**



- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని ఓడించాయన్న మంత్రి
- ఆ పార్టీల మధ్య ఫెవికాల్ బంధం ఉందన్న శ్రీధర్ బాబు
- బీజేపీ, బీఆర్ఎస్ కలయిక వారి పతనానికి తొలి అడుగు అన్న మంత్రి



## తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ.. భూసేకరణపై స్టే



## 'సేవ్ తెలంగాణ సపోర్ట్ బీజేపీ మా నినాదం'

## ప్రమాదం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ సర్కార్ నిజాలను దాచింది..

**ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై కేటీఆర్ సీరియస్**



ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం

(మిగతా 2వ పేజీలో)

# రాచకొండ రిజర్వాయర్ సాధనతోనే సంస్థాన్ మోక్షం

- తాగు - సాగునీరు సమస్య తీరాలంటే, రాచకొండ రిజర్వాయర్ నిర్మాణంతోనే సాధ్యం
- 20 ఏళ్లుగా రాచకొండ రిజర్వాయర్ కోసం రాజకీయాలకతీతంగా అఖిలపక్షం పోరాటం
- అయినా... ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా రిజర్వాయర్ పనులు ఇన్నాళ్లు స్థానిక రైతాంగాన్ని ఆశల పల్లకీ లో ఊరేగించిన గత ప్రభుత్వాలు... డి పి ఆర్ లు సిద్ధం చేసిన నిధులు కేటాయించని వైనం





( వార్త మిర్రర్ ప్రతినిధి బృందం/గణేష్ సాగర్, ఏలే భాస్కర్, ధనుంజయ నేత )

కరువు రక్కసి కరాళ నృత్యం చేసే మునుగోడు నియోజకవర్గంలోని మూడు మండలాలకు తాగు, సాగునీరు అందించే రాచకొండ రిజర్వాయర్ సాధన కోసం రాజకీయాలకతీతంగా రైతులు ఉద్యమించేందుకు సిద్ధమవుతున్నారు. నెర్ర బారిన నేలలు, నీళ్లు లేక బీడు బారిన భూములు... మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, మునుగోడు మండలాలలో ఎక్కడ చూసిన మనకు దర్శనమిస్తూనే ఉంటాయి. ఈ భూములకు సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన నక్కల గండి ప్రాజెక్టు చర్లగూడెం ద్వారా గ్రావిటీతో నీరందించేందుకు గత ప్రభుత్వాలు ప్రతిపాదనలను సిద్ధం చేశాయి... అయితే, ప్రతిపాదనలు సిద్ధమై ఏళ్లు గడుస్తున్నా రిజర్వాయర్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. మునుగోడు రైతాంగాన్ని ఆశల పల్లకీ లో ఊరేగిస్తూ గత, ప్రస్తుత ప్రభుత్వం , పాలకులు గారడీ మాటలతో మోసగిస్తూ వస్తూనే ఉన్నాయి. సంస్థాన్ నారాయణపురం మండలం కరువును తీర్చడానికి గత 20 ఏళ్లుగా స్థానిక రాజకీయ నాయకులు, రైతాంగ నేతలు అఖిలపక్షంగా ఏర్పడి పోరాటం చేస్తూనే ఉన్నారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ కరువు నేలను తడపడానికి నీళ్లందిస్తామన్నా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... అందరూ మునుగోడును కరువు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతామని హామీలిచ్చే వారే తప్ప అమలు చేసే వారే లేకుండా పోయారు. ఇప్పుడు నెర్ర బారిన ఈ నేలలకు కనీసం మూసీ ప్రాజెక్టు నుంచైనా నీళ్లు అందించమని కరువుతో అల్లాడుతున్న కొంతమంది రైతాంగం కోరుతున్నారు. అయితే, ఇప్పటికే డిపిఆర్ రూపొందించిన రాచకొండ రిజర్వాయర్ ను కాదని, మూసీ ప్రాజెక్టు నుంచి కరువు నేలకు నీళ్ళు అందించడం సాధ్యం కాదన్న విషయాన్ని స్థానిక రైతాంగం తెలుసుకోవాలని రైతు నేతలు కోరుతున్నారు. కృష్ణా జలాలతో నారాయణపురం, చౌటుప్పల్, మునుగోడు మండలాలను సస్యశ్యామలం చేసే రాచకొండ రిజర్వాయర్ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాలని కోరుతున్నారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు మూసీ నీరైనా అందించాలన్న కొంతమంది నేతల డిమాండ్ వెనుక స్వార్థం దాగి ఉందని రైతు నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చౌటుప్పల్ మండల పరిధిలోని పలు గ్రామాలు దివిస్ ఇతర ఫార్మా కంపెనీలు వెదజల్లే కాలుష్యకారకాలతో భూగర్భ జలాలన్నీ కలుషితమయ్యాయని, ఇప్పుడు మూసీ నీరు సరఫరా పేరిట ఆ నెపాన్ని మూసీ కలుషిత జలాల పైకి తోసేయాలని కుట్ర చేస్తున్నారంటున్నారు. ఏది ఏమైనా కరువుతో అల్లాడిపోతున్న సంస్థాన్ రైతాంగాన్ని ఆదుకోవాలంటే... రెండు టీఎంసీలతో నిర్మాణ ప్రతిపాదనలు చేసిన రాచకొండ రిజర్వాయర్ పూర్తి చేయాల్సిందేనని స్థానిక రైతాంగం డిమాండ్ చేస్తున్నారు.





రైతు నేతల ఇంటర్వ్యూలను
**బికే మీడియా వార్తామిర్రర్**
యూట్యూబ్ ఛానల్ లో చూడవచ్చు






# జర్నలిస్టు కూరెళ్లి సంతోష్‌కుమార్‌కు ఘన నివాళి

### సమాజ హితంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### సంతోష్ కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం







కాప్రా,వార్త మిర్రర్ మార్చ్ 06:జర్నలిస్టులు సమాజ హితంతో పాటు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.సీనియర్ పాత్రికేయులు కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ సంస్మరణ సభ కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కాప్రా ప్రెస్ క్లబ్ ఆవరణలో సీనియర్ పాత్రికేయులు ఎంపల్లి పద్మా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నా చిన్ననాటి మిత్రుడు జర్నలిస్ట్ సంతోష్ కుమార్ అకాల మరణం చాలా బాధాకరం.కాప్రా ప్రెస్ క్లబ్ కు సంతోష్ లేని లోటు తీరనిదని అన్నారు.ఇప్పటికైనా జర్నలిస్టులు ఆరోగ్య భద్రతకు భీమా పథకం తీసుకోవాలని,దీనికి తన సహకారాలు అందిస్తానని సోమశేఖర్ రెడ్డి ప్రకటించారు. ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష మాట్లాడుతూ లాక్ డౌన్ సందర్భంలో మీడియాలో అనేకసార్లు మాట్లాడించి ప్రోత్సహించారని కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ తో తనకున్న పరిచయాన్ని గుర్తు చేశారు. కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.కుషాయిగూడ ఎస్ఐ సాయిలు మాట్లాడుతూ సంతోష్ నీతి నిజాయితీ నిబద్ధతతో పని చేశారని కొనియాడారు.కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కూరెల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో కె రజనీకాంత్ రెడ్డి మురళి పంతులు,కనకరాజు గౌడ్,కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పటేల్ నరసింహ యాదవ్,ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్,జర్నలిస్టులు బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్,వి. రామచంద్ర మూర్తి,జి రోజా రాణి,గంగి కృష్ణ,ఎన్ శ్రీనివాస్ రెడ్డి,సింగం రాజు,జి.ఆంజనేయులు,కుమారస్వామి,డి శ్రీనివాస్ రావు,విజయ్,వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొని సంతోష్ కు నివాళులు అర్పించారు.

# త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్టు ఇస్తాం

### ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై శ్రీధర్ బాబు



త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్టు ఇస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తాము బీజేపీకి ఎన్నో రిటర్న్ గిఫ్టులు ఇచ్చామని, త్వరలో మరొకటి ఇస్తామని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని ఓడించాయని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఫెవికాల్ బంధం ఉందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అది మరోసారి వెల్లడైందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలవడమనేది వారి పతనానికి తొలి అడుగు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవడానికి బీఆర్ఎస్ బాగా శ్రమించిందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి తమకు ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో రంజాన్ గిఫ్టు ఇచ్చిందని భావిస్తే, త్వరలో తాము ఇస్తామని వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతిచ్చిన రవీందర్ సింగ్‌కు వచ్చిన ఓట్లు ఆయనకు వ్యక్తిగతంగా వచ్చినవే అన్నారు.

**రెండు పార్టీలు కలిసి ఓడించాయి: పొన్నం ప్రభాకర్**

బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. అభ్యర్థిని పెట్టకుండా బీఆర్ఎస్... బీజేపీతో కుమ్మక్కైందని మండిపడ్డారు. కేటీఆర్, హరీశ్ రావు నియోజకవర్గాల్లో జరిగిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు ఎవరికి ఓటేశారో చెప్పాలని నిలదీశారు. ఈ ఓటమిని తాము సమీక్షించుకుంటామని అన్నారు.



## చెట్టుకు ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



మిర్యాలగూడ, మార్చి 6:-( వార్త మిర్రర్) మిర్యాలగూడలోని రైల్వే స్టేషన్ కు దగ్గర్లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కు దగ్గరలో గురువారం ఉదయం జమాయిల్ చెట్టుకు ఉరి వేసుకొని గంధం అరుణ్ కుమార్ (26) మరణించాడు. దామరచర్లకు చెందిన అరుణ్ కుమార్ దామరచర్లలోని నాగకృష్ణా పెట్రోల్ బంకులో పని చేస్తున్నాడు. ఈ నెల ఒకటి ఉదయం 9 గంటలకు వెళ్లి రెండు రోజులు బంకులో పని చేసి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడని మిర్యాలగూడ రూరల్ పోలీస్ పి.లోకేష్ తెలిపారు. గురువారం ఉదయం చెట్టుకు ఉరి వేసుకున్నాడని అతని తమ్ముడు గంధం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబానికి అప్పగించారు.



## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వెంటనే అమలు చేయాలి

మిర్యాలగూడ, మార్చి 6:-( వార్త మిర్రర్) రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, రైతు సంఘం నాయకులు ఎర్రబోతు పద్మ కోరారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ శాఖ నుండి మండలం, జిల్లా, రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. రైతులందరు సంఘంలో సభ్యత్వం చేరి రైతు సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ప్రజా పోరాటాలు చేయాలని వారు అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు రైతు భరోసా కూడా అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక పైన భేషరతుగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు అన్నారు. వరి సాగు ఈసారి రైతులకు రబీ పంట ఆశాజనకంగా లేదని రైతులను నష్టపోయే పరిస్థితి ఉందని రైతులకు పంట బీమా సౌకర్యం ఉన్నట్లయితే కొంత రైతులకు కలసి వచ్చేదని వారన్నారు. కార్యక్రమంలో రైతులు కట్ట మాధవరెడ్డి, బంటు గురవయ్య, కాకాని ద్దులు కన్నెకంటి శ్రీనివాసు, కన్నకంటి రామాచారి, గువ్వల వెంకటయ్య, గువ్వల మట్టయ్య పాల్గొన్నారు.



## వీరమల్ల వారి వివాహా వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 6 :( వార్త మిర్రర్ ప్రతినిధి చిలువేరు జంగయ్య ) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన వీరమల్ల నరసింహ గౌడ్ – పద్మ దంపతుల కుమార్తె కావ్య శ్రీ( గౌతమి)– కిరణ్ కుమార్ గౌడ్ వివాహము శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామిఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, జక్కలి విక్రమ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, పల్లె ఆనంద్ గౌడ్, మారగోని శంకర్ గౌడ్, ఈసం బన్నీ, బానోతు కిరణ్ నాయక్, సిపిఐ నాయకులు మోగదాల సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బొల్లెపల్లి వారి వివాహ మహోత్సవములో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

### సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్-బిఆర్ఎస్ నేత జనగాం పాండు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం అనాజీపురం గ్రామస్తులు క్రి.శే బొల్లెపల్లి రాములు– లలిత గారి కుమార్తె బొల్లెపల్లి శ్రావణి ప్రభాకర్ వివాహ మహోత్సవ కార్యక్రమంకి హాజరైన. భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నూతన వధ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్క అశోక్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు బొల్లెపల్లి అరవింద్, స్వామి,కొండల్ జనాగం మహేష్,తదితరులు పాల్గొన్నారు

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఇతర అవసరాలకు మళ్లించకూడదు

**కేంద్రీయ నవోదయ విశ్వవిద్యాలయానికి వెంటనే భూములను కేటాయించాలి**

**హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి**

**మూత పడిన చెక్కర ఫ్యాక్టరీలను వెంటనే పునరుద్ధరించాలి**

**బి.సి కులస్తుల రిజర్వేషన్లో అన్యమతస్తులను చేర్చకూడదు**

**రాష్ట్ర ప్రభుత్వం అలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు నశించాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి**



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 6కాంగ్రెస్ ప్రభుత్వ రైతు, విద్యార్థి వ్యతిరేక విధానానికి నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తాహిసిల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ....జవహర్ నవోదయ విద్యాలయాన్ని అడ్డుకుంటున్న మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే శ్రీ పి సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలకు విద్యా పరంగా ప్రయోజనం కలిగేలా జవహర్ నవోదయ విద్యాలయాన్ని జక్రాన్‌పల్లి మండలం కలీగోట్ వద్ద భూకేటాయింపు జరగాలని జిల్లా కలెక్టర్ ని ఆయన కోరారు. అయితే మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ షుగర్ ఫ్యాక్టరీకు చెందిన కేవలం 8 ఎకరాల భూమిలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్మాణం జరపాలని ప్రతిపాదనలు పంపించారు. నవోదయ విద్యాలయ స్థాపనకు కనీసం 30 ఎకరాల భూమి అవసరం ఉండగా, కేవలం 8 ఎకరాలు మాత్రమే ఇచ్చి, విద్యాలయ ఆమోదానికి అడ్డుతగిలే సుదర్శన్ రెడ్డి నవోదయ విద్యాలయం శాంక్షన్ కాకుండా అభివృద్ధికి నిరంతరం అడ్డుపడుతున్నారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ గురించి కమిటీ వేయడం జరిగింది, కానీ అప్పుడు కూడా ఏమీ చేయలేని పరిస్థితి. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ వేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే పునరుద్ధరణ చేపడతామని చెప్పి దొంగ హామీలు ఇచ్చి ఇప్పుడు ఉన్నటువంటి కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బుద్ధి తక్కువగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్, గవర్నమెంట్ ఉమ్మడి ఆధీనంలో ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఏ విధంగా నవోదయ స్కూల్ కి కేటాయిస్తారు? వాళ్లు బుద్ధి తెచ్చుకొని ఆలోచించాలి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి కేంద్ర బిందువు అయిన షుగర్ ఫ్యాక్టరీ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ కి ఎసరు పెట్టారు. దాని సబ్ సెంటర్ అయినా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా అంతే అని చెప్పకనే చెప్పారు. జగిత్యాల జిల్లాలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు మరి ముఖ్యంగా మంత్రి శ్రీధర్ బాబు కమిటీలో ఉన్నటువంటి నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వాళ్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. నిజాం షుగర్ ఫ్యాక్టరీలు ఎప్పుడు పున ప్రారంభిస్తారో ఇప్పటికిప్పుడే ప్రకటించాలి. అదేవిధంగా నవోదయ విద్యాలయానికి వెంటనే స్థలాన్ని కేటాయించాలి. లేకపోతే ఈ అసమర్థపు పాలన చేస్తున్నటువంటి సీఎం రేవంత్ రెడ్డి గద్దె దిగిపోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు, విద్యా సంస్థలు మంజూరు చేస్తోంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అసత్య ప్రచారాలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిని సంకుచిత ఆలోచనలతో అడ్డుకుంటోంది అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువాల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, పిల్లి శ్రీనివాస్, జగిత్యాల్ నియోజకవర్గం, ధర్మపురి నియోజకవర్గ మండల అధ్యక్షులు, జిల్లా మండల పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ప్రిపేర్ కావాలి

**జై భవ విజయీభవ పాంప్లెట్ ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 6

గురువారం రోజున జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పదవ తరగతి పరీక్షల నిమిత్తం ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు వారు మంచిగా పరీక్షలు రాయడానికి జై భవ విజయీభవ అనే పాంప్లెట్ ఆవిష్కరించి విద్యార్థులకు పాంప్లెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 10 వ తరగతి పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ప్రిపేర్ కావాలని తెలిపారు.రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాల వద్ద (144) సెక్షన్ అమలు ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాలలో కావాల్సిన లైటింగ్ ,బాత్రూమ్స్, త్రాగునీరు వంటి ఏర్పాట్లు చేస్తున్నాము అని తెలిపారు. ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు ప్రోటోకాల్ ప్రకారం తరలించడం జరుగుతుందని, ప్రశ్న పత్రాలు లీక్ కాకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ కాకుండా సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని వేసవికాలం నేపథ్యంలో విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద ఓ.ఆర్.ఎస్, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సూదన్, జిల్లా విద్యా అధికారి రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా విడం సాయి కిషోర్ నేత ఏకగ్రీవంగా ఎన్నిక

### ప్రధాన కార్యదర్శిగా గర్దాస్ రాఘవేంద్ర



సంస్థాన్ నారాయణపూర్ మార్చి 6:( వార్త మిర్రర్ ప్రతినిధి చిలువేరు జంగయ్య ) నారాయణపూర్ మండల కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా విడం సాయి కిషోర్ నేత ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సాయి కిషోర్ మాట్లాడుతూ పద్మశాలి యువజన సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన పద్మశాలి కుల బంధువులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు. నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులుగా సింగం భాస్కర్, సూర్య పెల్లి భాను ప్రకాష్, కార్యదర్శి సూర పెల్లి గణేష్, కోశాధికారి సంగిశెట్టి నరేష్, సహాయ కార్యదర్శి గుర్రం సత్యనారాయణ, క్రీడల కార్యదర్శి ఒంగరి కృష్ణ ప్రసాద్ సభ్యులుగా ఏలే నరసింహ, గంజి ఉమాకాంత్, పగిడిమర్రి రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



## ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికేట్ లేదని చిన్నారిని పాఠశాల నుండి తీసేసిన సిబ్బంది

**చెత్తలో దొరికిన పుస్తకంలో అక్షరాలు దిద్దుతూ చదువుకుంటున్న చిన్నారి**

**చిన్నారి ఇంట్లో పుట్టడంతో జనన ధ్రువీకరణ పత్రం ఇవ్వని ఆసుపత్రి సిబ్బంది**

**10 వేలు ఇస్తే పత్రాలు ఇప్పిస్తాం అంటున్న దళారులు**

హైదరాబాద్, మార్చి 06(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

హైదరాబాద్ సనత్‌నగర్‌లోని దాసారం బస్తీలో ఉండే అశోక్, మమత దంపతుల కూతురు శ్రీవిద్య(8)కు చదువుపై మక్కువ ఎక్కువ అందరూ పిల్లల్లానే తాను చదువుకోవాలని అనుకుంది.. కానీ శ్రీవిద్యకు ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికేట్ లేదని స్థానిక పాఠశాలలో చేర్చుకోలేదు. తల్లిదండ్రులు శ్రీవిద్యను ఏడాది క్రితం స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో చేర్పించగా, తనకు ఆధారు కార్డు, బర్త్ సర్టిఫికెట్ లేదని యాజమాన్యం పాఠశాల నుండి పంపించారు. బర్త్ సర్టిఫికెట్ కోసం అధికారులను సంప్రదిస్తే.. పాప ఏ తారీఖున పుట్టిందనే వివరాలతో ఆసుపత్రి వారు ఇచ్చిన పత్రం తేవాలంటున్నారని.. పాప ఇంట్లోనే పుడితే ఆ పత్రం ఎలా నుంచి తేవాలని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.10 వేలు ఇస్తే అన్ని పత్రాలూ సిద్ధం చేస్తామని కొందరు చెబుతున్నారని అంత డబ్బు తమ దగ్గర లేదని శ్రీవిద్య తల్లిదండ్రులు వాపోయారు అధికారులు దయ తలచి ఆ సర్టిఫికెట్లు ఇప్పించి తమ కూతురు చదువుకునేలా చూడాలని వేడుకున్నారు



## పట్ట భద్రుల ఎమ్మెల్సీ విజయంతో రాయికల్ బిజెపి నాయకుల సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 6

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి అఖండ విజయం సాధించిన సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని గాంధీ చౌక్ వద్ద రాయికల్ బిజెపి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేస్తూ టపాసులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల మహేశ్, రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బొడగం శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ పట్టభద్రులు, మేధావి వర్గం, ఉపాధ్యాయులు అందరూ బిజెపి వైపే ఉన్నారని, ఈ విజయంతో ముందు స్థానికంగా జరిగే అన్ని ఎన్నికలలో విజయం సాధిస్తూ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి డబుల్ ఇంజన్ సర్కారుతో మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్ష్యురాలు సురతని బాగ్యలక్మి, కుర్మ మల్లన్న, కన్వీనర్ లు సాయిరాజ్, సామల్ల సతీష్, కడార్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కునారపు భూమేష్, ఓబీసీ మోర్చ అధ్యక్షులు తోపారపు ఆశన్న, సింగని సురేందర్ అల్లే నర్సయ్య, సతీష్ , గిరిజన మోర్చ నాయకులు తిరుపతి నాయక్, సీనియర్ నాయకులూ మచ్చ నారాయణ బూత్ అధ్యక్షులు రవి కిరణ్, ఎల్లాగౌడ్, కంటే భూమేష్, కనుక ప్రభాకర్, పట్టణ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సందుపట్ల మల్లయ్య సగర గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ టిసి ఎఫ్ సి చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ సగర సంఘం నాయకులు సందుపట్ల రాజేష్ సాగర్, రాము సాగర్, లక్ష్మణ్ సగర మరియు గార్ల తండ్రి కీ.శే సందుపట్ల మల్లయ్య దశదినకర్మకు టి ఎస్ టి సి ఎఫ్ సి చైర్మన్ పల్లె రవికుమార్ పాల్గొని సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోనీ ప్రజలతో మల్లయ్య మమేకంగా ఉండేవారన్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాదేపల్లి పులి రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

వార్త మిర్రర్

శుక్రవారం, మార్చి 07, 2025



## తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### - సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్

మిర్యాలగూడ మార్చి 6:-( వార్త మిర్రర్) సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామం లో సర్వే నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన తప్పు మళ్ళీ ప్రభుత్వం కూడా చేయకుండా యువతకు ఇచ్చినా హామీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద యువతకు అనేక ఆశలు ఉన్నాయని ఆ ఆశలు అడియాశలు చేయకుండా ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా గ్రూప్ 4 ఇతర గ్రూపులు, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని ఆయన కోరారు. దాదాపు రాష్ట్రంలో 40 లక్షలపై నిరుద్యోగులు ఉన్నారని ఉద్యోగాలన్న ఇవ్వాలని, లేదా ఉపాధి అన్న చూపించాలని, దానికోసం జిల్లాలో స్థానిక పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధి చూపలేని పక్షంలో కనీసం నిరుద్యోగ భృతి అయిన ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా పదివేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం ఖచ్చితంగా నిరుద్యోగ ఆశలు తీరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోట్ల శ్రీనివాస్రెడ్డి, ఆశీర్వాదం, సైదులు, రవి పాల్గొన్నారు



## ప్రీమియర్ లీగ్4 ను సందర్శించిన తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 6


జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో గురు వారం రోజున అల్లిపూర్ ప్రీమియర్ లీగ్ 4 ను సందర్శించి ప్లేయర్స్ కి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.వారి వెంట మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, ప్యాక్స్ చైర్మన్ రాజలింగం, మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, నాయకులు వెంకటేష్, మహేష్, ప్రశాంత్, సాయి రెడ్డి, వేణు, ప్రవీణ్, జగదీష్ తదితరులు ఉన్నారు.



## అన్యాలపు మాధవి (కావ్య) కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 06(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ )

ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న అన్యాలపు మాధవి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.ఇలాంటి జన్మదిన వేడుకలు, మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు, ఆనందంగా జీవించాలని, చదువులో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## రామన్న కల్యాణకానుకఅభినదనియం ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ మార్చి 06 వార్త మిర్రర్ :

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాలుగా ఆడపిల్ల వివాహ సమయంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమీ-రాంసింగ్ నాయక్ తన సొంతంగా 2016/-రూపాయలను కల్యాణ కానుకను అందించటం అభినందనీయం అని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం నాడు కొర్రతాండకు చెందిన కొర్ర కృష్ణ-శారదా ల కుమార్తె కావేరి వివాహం బ్రిడ్జితాండకు చెందిన గౌతమ్ తో జరిగిన వివాహానికి ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య గౌడ్.మాజీ ఎంపీపీ గోవింద్. మాజీ సర్పంచ్ దిప్ల నాయక్.నాయకులు శ్రీకాంత్. శ్రీను.కృష్ణ.తరుణ్.కుమార్.ప్రశాంత్. పత్య. దవేందర్.మహేష్.భీమ్ సింగ్. రాజేందర్. రవి.బాలాజి. సేవ్య. శ్రీను.బద్దు. లవ. స్వామి తదితరులు ఉన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్రీడలు, ఉచిత వైద్య శిబిరం

మిర్యాలగూడ, మార్చి 6:-( వార్త మిర్రర్) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, అబ్స్టెట్రిక్స్, గైనకాలజీ సొసైటీ సహకారంతో నల్లగొండ జిల్లా టీఎన్జీఎస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నాగిళ్ల మురళి, కారదర్శి జె.శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఉచిత మెగా ఉమెన్ హెల్త్ క్యాంపు, క్రీడా పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.హెల్త్ క్యాంపు, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలలో మహిళా ఉద్యోగినులు, పశుసంవర్ధక శాఖ మహిళా ఉద్యోగినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎన్జిఓస్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.మురళీ, జె.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ, కుటుంబ భాధ్యతలలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని అందరికీ ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో రోజు ఎంతో ఒత్తిడికి గురయ్యే మహిళ ఉద్యోగులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల వలన వారికి కొంత మానసిక ఉల్లాసం కలుగుతుందని పాల్గొన్న మహిళా ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. వెటర్నరీ పారావెట్ ఫోరం అధ్యక్షులు ఎండి.అజీమొద్దీన్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళా అభ్యుదయమే సమాజ అభ్యుదయమన్నారు. విద్య, వైద్య, రవాణా, సాంస్కృతిక, రాజకీయ, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో రాణిస్తున్న మహిళలు శక్తివంతులుగా ఆరోగ్యంగా ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. విలువైన పరీక్షలను, ఉచిత మెగా మహిళా ఆరోగ్య శిబిరం,



క్రీడపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినందుకు టీఎన్జీఓస్ అధ్యక్ష కార్యదర్శులకు వైద్యారోగ్య శాఖ బృందానికి, డాక్టర్స్ బృందానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటరినేరియన్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సుజాత, రాధిక, జ్యోతిలత, శివనాగ మల్లేశ్వరి, నవనీత, కౌసర్ జహాన్, స్వాతి, సమీన, సౌజన్య,రేణుక, అనిత కన్యాకుమారి, ఇందిరా పాల్గొన్నారు.

## దేవరకొండ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

### జిల్లా కలెక్టర్ కు ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటి వినతిపత్రం

దేవరకొండ మార్చి 06 వార్త మిర్రర్ దేవరకొండ బాలికల గురుకుల సీఈవో పాఠశాల ప్రిన్సిపాల్ గారిని సస్పెండ్ చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారికి దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ... చదువుకోడానికి వచ్చిన విద్యార్థులతో పాఠశాలలో ఉన్న చెత్తా,చెదారం తొలగించే పనులు నిమగ్నం చేసి విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్నారని ఈనెల 5వ తారీఖున ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలకు సెంటర్ గా ఉన్నటువంటి పాఠశాల అక్కడ ఉన్నటువంటి పారిశుద్ధ్య సిబ్బందితోటి శుభ్రం చేయాల్సింది ఉండగా. విద్యార్థులతో తమ పనులు చేపిస్తూ ఇష్టాను సారంగా వ్యవహరిస్తూటువంటి ప్రిన్సిపాల్ ని తక్షణమే ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలని అన్నారు.ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగానే నెల రోజుల క్రితం జరిగినటువంటి ఫేర్వెల్ డే ఫంక్షన్ గుర్తుతెలియని వ్యక్తులు రాత్రిపూట హాస్టల్ విద్యార్థులో ప్రవేశించి వచ్చి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ప్రిన్సిపల్ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి విద్యార్థుల్లో చదువు దూరం చేస్తున్నటువంటి ప్రిన్సిపాల్ గారిని చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ మండల అధ్యక్షుడు రామావత్ రాజేష్, కె.సంతోష్, ఆంజనేయులు,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి హవా

### - ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి





కల్వకుర్తి మార్చ్6 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణలో ఏ ఎన్నికల నిర్వహించినా తెలంగాణ ప్రజలు బిజెపికి అనుకూలంగా ఉన్నారని రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవాసం చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా మరియు స్వీట్ల పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథి తల్లోజు ఆచారి మాట్లాడుతూ విజయనందించిన ఓటర్లకు, బిజెపి కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.రెండు ఎమ్మెల్సీ స్థానాలు బిజెపి కైవసం చేసుకోవడం శుభ పరిణామాలు అని,రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందడం ప్రజలు తీవ్ర నిరాశతో కాంగ్రెస్ పార్టీకి ఏ ఒక్కరూ ఓటు వేయకపోవడంతో ఒక్క స్థానాన్ని కూడా గెలువ లేకపోయినా అన్నారు. తెలంగాణలో ఏ ఎలక్షన్ జరిగినా ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణలో ఎమ్మెల్సీ చాంపియన్ ట్రోఫీలో బిజెపిదే విజయం

కల్వకుర్తి ఊర్కొండ మార్చ్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- కరీంనగర్,అదిలాబాద్ నిజామాబాద్,మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ని మట్టి కరిపించిన బిజెపి పార్టీ ఊర్కొండ మండల కేంద్రంలో కరీంనగర్ హైదరాబాద్ నిజామాబాద్ మెదక్ గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుమల్కా కొమరయ్య,అంజి రెడ్డి, అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులపై గెలుపొందిన శుభ సందర్భంగా బాణసంచా కాల్చి స్వీట్స్ పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. కమలనాథుల్లో నూతన ఉత్సాహం నెలకొంది బిజెపి శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణలో 70 శాతం బిజెపి ఇదేనని రాబోయే రోజుల్లో 100 శాతం విజయాన్ని సాధిస్తామని అన్నారు. మార్పు కోరుతున్న ప్రజలకు బిజెపి దిక్సూచిలా కనిపించిందని ఇకపై ఎన్నికలు జరిగినా విజయపరంపర బిజెపిదేమని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపు బిజెపిదేని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు కేంద్రమే ఇస్తుందని, ప్రజలు అన్ని గమనిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమైనారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి,మండల అధ్యక్షులుకే రాజేందర్ గౌడ్, పరుశరాములు,వెంకటేష్,శివ,పూర్ణచందర్ రెడ్డి,వేణు నాయక్,లక్ష్మణ్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి,మల్లేష్,వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి,గోపి కొమ్ము,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## వీరమల్ల వారి వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ శ్రీహరి-స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన వీరమల్ల నరసింహ గౌడ్-పద్మ దంపతుల కూతురు కావ్య శ్రీ-కిరణ్ కుమార్ గౌడ్ వివాహం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన, మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు సికీలమెట్ల శ్రీహరి, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వి.ఎన్ గౌడ్, రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్, తెలంగాణ బిక్షం, వీరమల్ల ఆంజనేయులు, పాశం కృష్ణ యాదవ్,తదితరులు వీరమల్ల వారి వివాహం మహోత్సవంలో పాల్గొన్నారు




## జేనిగే కొమురయ్య కాలనీలోని నీటి సమస్యపై బడంగ్పేట్ కమిషనర్ కి వినతి పత్రం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 6 ...

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ జనగే కొమురయ్య కాలనీలో గత ఆరు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలనీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి నేతృత్వంలో కాలనీవాసులు బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో తాగునీటి సరఫరా అందకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్ డిపార్ట్మెంట్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు.పైగా, సమస్య తమ పరిధిలోకి రాదని, మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించాలని వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు సమాధానం చెప్తున్నారు.నీటి సరఫరా లేకుండానే బిల్లులు రావడం అత్యాశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కాలనీలో నీటి సరఫరా అందించకుండానే ఒక్కో ఇంటికి ?17,000 చొప్పున వాటర్ బిల్లులు జారీ చేయడం జరిగింది తగిన నీటి వసతి లేకుండా ప్రజలను ఇలా బిల్లుల భారంతో వేధించడం అన్యాయమని రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు కాలనీవాసుల సమస్యను గమనించిన కమిషనర్ రెండు రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి గారు స్పందిస్తూ, “రెండు రోజులు కాదు, వారం రోజులు సమయం తీసుకోండి. కానీ ఈ సమస్య శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలి” అని కోరారు.నీటి సరఫరా చేయకుండా జారీ చేసిన బిల్లులను వెంటనే రద్దు చేయాలి.కాలనీవాసులకు తక్షణమే తాగునీటి సరఫరా కల్పించాలి.సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని, ఇలాంటి అన్యాయ నిర్ణయాలు మళ్లీ జరగకుండా చూడాలి.త్వరలోనే సరైన చర్యలు చేపట్టకపోతే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రజలు హెచ్చరించారు.



## సింగరావుపేటలో బిజెపి నాయకుల సంబురాలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 6ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి చిన్న మైల్ భారీ మెజార్టీ విజయం సాధించిన సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగరావుపేట గ్రామంలో బిజెపి నాయకులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగారావుపేట గ్రామశాఖ అధ్యక్షులు పుప్పాల రాజారెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి ముడపెల్లి వేణు, గుగ్గిళ్ళ శివ, గాజర్ల రాజు, సతీష్, శ్రీను, బద్రి మరియు కార్య కర్తలు పాల్గొన్నారు...వీరపూర్ లో విజయోత్సవాలుఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి చిన్న మైల్ భారీ మెజార్టీ విజయం సాధించిన సందర్భంగా రాయికల్ మండలం వీరాపూర్ భాజపా గ్రామ శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు.

## రాబోయే రోజుల్లో తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

### - ఎస్సీ ఎస్టీ బీసీలను కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మీద పోరాటం చేస్తాం : రాజు నేత



కల్వకుర్తి మార్చ్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేయడం అలవాటుగా మారిందని ఓయూ జేఏసీ చైర్మన్,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఓబీసీ మోర్చా నాయకుడు ఎనుగంటి రాజు నేత అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను మర్చిపోయి కేవలం రాజకీయాలు చేస్తున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మా ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ, బీసీలకు సముచితం ప్రాధాన్యత న్యాయం కచ్చితంగా జరుగుతుందని అన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మీద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాం. కాంగ్రెస్ పార్టీ మీద బిజెపి తెలంగాణ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో 90 శాతానికి పైగా ఉన్న జనాభా ఎస్సీ, ఎస్టి,ఓబిసి లు కలిసికట్టుగా జంగ్ సైరన్, యుద్ధం ప్రకటించబోతుంది. మోసాలను,అన్యాయాలను, అక్రమాలను ఇక సహించేది లేదు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు ఇద్దరు గెలవడం చాలా సూచకమని ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ విజయ పరంపర కొనసాగుతుందని రాజు నేత తెలిపారు.



## గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు ట్రెజరీ ద్వారా ప్రభుత్వమే చెల్లించాలి

### జీ.పి యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ వినతి

వార్త మిర్రర్ రాయికల్ ( తిరుమల శంకర్) మార్చి 6గురువారం రోజున జీ, పి, యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యల పై జగిత్యాల నియోజక వర్గం శాసన సభ్యులకు డా. సంజయ్ కుమార్ కి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని వేతనాలు పెంపు వేతనాలకు 2025-2026 బడ్జెట్ సమావేశాలు లో ప్రత్యేక వేతన పద్దు గ్రాంట్ కేటాయించి ట్రెజరీ ద్వారా ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి పులి మల్లేశం, పోతుగంటి లచ్చయ్య, వంగ రాజేశం, బేతి లచ్చయ్య, గుండ గంగాధర్ , చిలుముల లచ్చయ్య, బోనగిరి గంగయ్య, బొర్ర లక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శిగా పున్న శ్రీనివాస్ నియామకం

### నియమకానికి సహకరించిన జిల్లా పద్మశాలి సంఘానికి కృతజ్ఞతలు



దేవరకొండ మార్చి 06 వార్త మిర్రర్ :::::::

నలగొండ జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ పున్న శ్రీనివాస్ ను నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పొట్ట బత్తుల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవరకొండ పట్టణానికి రెండుసార్లు మాజీ కౌన్సిలర్ పనిచేశారని, తన భార్య పున్న అమరావతి మాజీ కో ఆప్షన్ సభ్యురాలుగా కొన సాగిందని ప్రజా ప్రతినిధిగా కొనసాగుతూ ప్రజల ఆదరబి, మానాలు చూరగొన్నారని భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



## నల్లగొండ జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శిగా పున్న శ్రీనివాసులు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కారం

దేవరకొండ మార్చి 06 వార్త మిర్రర్ :నలగొండ జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ పున్న శ్రీనివాసులుని నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పొట్ట బత్తుల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్వేష్ రెడ్డి అదే కర్నాటి మణిదీప్, పున్న వెంకటేష్ అంజి ముసిని అంజన్, శివ వంశీ పగిడిమర్రి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో డివిజన్ స్థాయి అధికారులతో ఎమ్మెల్యే,కలెక్టర్ సమావేశం

దేవరకొండ మార్చి 06 వార్త మిర్రర్ :దేవరకొండ డివిజన్ పరిధిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అధికారులను ఆదేశించారు. గ్రామాలు, మున్సిపల్ కాలనీలలోని చివరి ఇండ్ల వరకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గురువారం జిల్లా కలెక్టర్ దేవరకొండ ఆర్ డి ఓ కార్యాలయంలో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ తో కలిసి దేవరకొండ డివిజన్ పరిధిలోని మండలాలలో తాగునీరు, ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, ఆర్ అండ్ ఆర్ భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు.తాగునీరు వృధా అవుతుందని, దీనిపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఒకవేళ ఎవరైనా బలవంతంగా వాల్వులు తీసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్న హెచ్చరికను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైట్ క్లియర్ గా ఉన్నచోట తక్షణమే ఫోటోలను తీసి పంపించాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని, ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించే ముందు మార్కింగ్ చేసి సంబంధిత శాసనసభ్యుల ద్వారా ప్రారంభించాలని ఎంపీడీవోలను ఆదేశించారు.దేవరకొండ మున్సిపాలిటీ తో పాటు, అన్ని గ్రామాలలో డిమాండ్ కు సరిపడ తాగునీటిని సరఫరా చేసే విధంగా మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ విద్యుత్ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. ఆయా మండలాల వారిగా తాగు నీటి డిమాండ్, ప్రస్తుతం చేస్తున్న తాగునీటి సరఫరాలను, అలాగే ఎక్కడైనా తాగునీటి సరఫరాకు సరిపడే నీరు లేనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.పెండ్లి పాకల ప్రాజెక్టు కింద నాలుగు



గ్రామాలలో ముంపు సందర్భంగా సర్వే సమయంలో నిర్మాణాలకు సంబంధించిన విలువను సరిగా చేయలేదని, అందువల్ల న్యాయపరంగా ఆ గ్రామాలలో ఇండ్లు నష్టపోయిన వారికి పరిహారం వచ్చేలా చూడాలని కలెక్టర్తో ఎం ఎల్ ఏ కోరారు. గుడి తండా, కారోబార్ తాండ తదితర గ్రామాలలో భూసేకరణ సమస్యలను ఈ సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ ,ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్,విద్యుత్, అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



## రాసాల వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాసాల వెంకటేష్ సాగర్- ఈశ్వర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) బోడపాడు గ్రామానికి చెందిన రాసాల అంజయ్య కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన, భగీరథ ఆత్మగౌరవ భవన ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్, వారాహి ఇన్ఫ్రా ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ రసాల ఈశ్వర్ సాగర్, సగర సంఘం యువజన నాయకులు నాగరాజు, నల్లగొండ సగర సంఘం యువజన నాయకులు గంటా శ్రీశైలం, బకారంరాజు, రసాల రాంబాబు తదితరులు రసాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు



## వరి పొలాలను పరిశీలించిన ఏడీఏ

మందమర్రి మార్చి 6: వార్త మిర్రర్ ఈ

మండలంలోని పొన్నారం, లేమూర్ గ్రామ శివారు వరి పొలాలను గురువారం చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు లతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వరి పొలాలు చిరు పొట్ట దశలో ఉండి, అగ్గి తెగులు, కాండం తొలుచు పురుగు ఆశించినట్లు గుర్తించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్గి తెగులు ఆశించినప్పుడు వరి ఆకులపై గోధుమ ఎరుపు కలగలిసిన నూలు కండి ఆకారపు మచ్చలు ఏర్పడి, క్రమేణ అవి కలిసిపోయి, ఆకులు ఎండిపోతాయని,మెడ విరుపు సైతం వస్తుందని తెలిపారు. అగ్గి తెగులు నివారణకు ట్రీసైక్లోజోల్ 75 డబ్ల్యూపి కలది 120 గ్రాములు,50 గ్రాముల ప్లాంటుమైసిన్ తో కలిపి పైరు పై పిచికారీ చేసుకోవవాలని సూచించారు. అదే విదంగా కాండం తొలచు పురుగు నివారణకు కార్తాప్ హైడ్రోక్లోరిడ్ 50 శాతం ఎస్పి కలది 250 నుంచి 400 గ్రాములు లేదా క్లోరాంతనిలిప్రోల్ 18.5 ఎస్సి కలది 60 మీ.లీ. ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు పెంచాల మధు, పెంచాల రంజిత్ లు పాల్గొన్నారు.



## ఎస్సీ రిజర్వేషన్ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన గోపి రజక

### మంత్రి ని శాలువాతో సన్మానించిన కేతూరి రవి

హైదరాబాద్, మార్చి 06(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ): ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే కులం దేశవ్యాప్తంగా ఒకే వృత్తి చేస్తున్న రజక కులానికి ఒకే రిజర్వేషన్ ఉండాలి కాని భిన్న రిజర్వేషన్లు ఉండటం చాలా బాధాకరమని గోపి రజక అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో గురువారం రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి , ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్. ఈసందర్భంగా గోపి రజక మాట్లాడుతూ 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో రజకుల ఎస్సీ రిజర్వేషన్ అంశంపై అసెంబ్లీలో మాట్లాడిన ఎనుముల రేవంత్ రెడ్డి నేడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కావున అసెంబ్లీలో బిల్లు పెట్టే విధంగా తమరు చొరవ తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గోపి రజక కోరారు. మంత్రివర్యులు స్పందిస్తూ మెమోరండంలోని అన్ని విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.



## డీసీపీ, లెన్స్ కార్ట్ నిర్మాణాలకు భూమి పూజ

### చేసిన మంత్రి శ్రీధర్ బాబు

### స్థానికులకే ఉపాధి, ఉద్యోగాలు: భూనిర్వాసితుల రుణం తీర్చుకుంటాం: కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 6 ...

ఫోర్త్ సిటీతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలో వచ్చే ప్రతీ పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ శాఖామాత్యులు శ్రీధర్ బాబు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో డీసీపీ కార్యాలయం, లెన్స్ కార్ట్ పరిశ్రమ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మహేశ్వరం, కందుకూరు మండలాల్లో రూ. 12 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... లెన్స్ కార్ట్ పరిశ్రమ ఏర్పాటుకు 52 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు.రూ.1500 కోట్ల పెట్టుబడితో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించే కళ్ల అద్దాల పరిశ్రమలో 1500మందికి ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.భూములిచ్చిన రైతన్నలకు ప్లాట్లు, పరిహారం, ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేస్తామని ఐటీ మంత్రి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... 20 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న ఇక్కడి రైతులకు తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. లెన్స్ కార్ట్ పరిశ్రమతో మహేశ్వరం నియోజకవర్గం బ్రాండ్ ఇమేజ్ మరింత పెరగనుందని తెలిపారు.తాను చెప్పగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు సహా ఉన్నతాధికారులు, పరిశ్రమల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి సహా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి రామిడి జ్యోతి నర్సి రెడ్డి లక్ష రూపాయలు విరాళం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 6 ...

టీచర్స్ కాలనీలి లో నూతనంగా నిర్మితం అవుతున్న లిశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి,శ్రీ భవాని రామలింగేశ్వర సహిత అభయ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి నందిహిల్స్ కాలనీ నివాసి రామిడి జ్యోతి నర్సి రెడ్డి %ూ/శీ%. రామిడి బుచ్చి రెడ్డి 100000/- ( లక్ష రూపాయలు ) విరాళం ప్రకటించి గురువారం -ఆలయ కమిటీ మరియు కాలనీ కమిటీ సమక్షంలో 50,000 ఇవ్వడం జరిగింది ఆలయ నిర్మాణానికి ఎవరైనా దాతలు కాలనీ వాసులు ముందుకు రావాలి అనిఆలయ కమిటీ సభ్యులు పేర్కొనడం జరిగింది

# ఏసీబీకి పట్టుబడ్డ విద్యుత్ ఏడి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 06

చౌటుప్పల్ మండల కేంద్రంలోని పనిచేస్తున్న విద్యుత్ ఏడీ శ్యాం ప్రసాద్ కార్యాలయంపై గురువారం రోజున ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి నిర్వహించిన ఘటనలో చౌటుప్పల్ నిర్వహించడం జరిగింది.ప్రైవేటు పరిశ్రమ యజమాని నుండి రూ.70వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా చౌటుప్పల్ ఏడి పట్టుకున్నారు.చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రామ సమీపంలోని ఓ పరిశ్రమ యాజమాని నుండి సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం విద్యుత్ ఏడీ శ్యాంప్రసాద్ రూ.70వేలు లంచం తీసుకొని చూసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు...

# సామాజిక న్యాయాన్ని నెలకొల్పడం ఇస్లాం మతం యొక్క ప్రధాన లక్ష్యం.!

## మహమ్మద్ అబ్దుల్ భారీ ఫరుకి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : జకాత్ డబ్బులు పంచడంలో బీద బంధువులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా సామాజిక, ఆధ్యాత్మిక లక్ష్యాలు సాధించబడతాయి ఇది సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడం ద్వారా సమతుల్య మరియు న్యాయమైన సమాజాన్ని నిర్మించడంలో సహాయపడుతుంది

**జకాత్ (ధర్మ దానం)**

ఇస్లాం లో 5 మూల స్తంభా లు వాటి లో జకాత్ ఒకటి. మూల స్తంభాలు అంటె ప్రతి ముస్లిము అనుసరించాల్సిన ముఖ్యమైన ఆధ్యాత్మిక, ధార్మిక ఆచారాలు మరియు విధులు ఇవి ఒక విశ్వాసి జీవితంలో ప్రాముఖ్యమైనవి. జకాత్ అంటే "పవిత్రత" అనే అర్థం, ఇది ధనికులు తమ సంపదలోని ఒక భాగాన్ని పేదలకు ఇచ్చి, తమ ఆర్థిక సంబంధాలూ, ఆధ్యాత్మిక పునరుత్థానాన్ని పావనతరం చేయాలని ఉద్దేశిస్తుంది.

**(జకాత్ ప్రాముఖ్యత)**

ఆధ్యాత్మిక పశ్చాత్తాపం: జకాత్ ద్వారా ధనవంతులు తమ ధనాన్ని పేదలకు ఇచ్చి, వారి మనసులో ధన, అహంకారం వంటి దుష్ప్రవృత్తులను తొలగించుకుంటారు. సమాజంలోని సమానత్వం: జకాత్ పేదలు, పీడితులు, అనాథలు, అభావితులు, మరియు ఇతరుల సహాయానికి దోహదపడుతుంది, తద్వారా సమాజంలో ఐక్యత మరియు సమానత్వం పెరిగి, సామూహిక సామరస్యాన్ని ఏర్పాటు చేస్తుంది.ఆర్థిక సమతౌల్యం: ధనికులు తమ సంపదను పేదలకు అందించి, సంపద సమగ్రతలో సమతౌల్యం ఏర్పడుతుంది. ఇది అధిక సంపదకున్నవారికి బాద్యతలు కేటాయిస్తుంది, తద్వారా సమాజంలోని విభజన తగ్గుతుంది. ధర్మం మరియు పుణ్య ప్రాప్తి: జకాత్ ఇస్లామిక్ విధి ప్రకారం దేవుని ఆజ్ఞను పాటించడం మరియు పుణ్యం పొందడానికి ఒక మార్గం.జకాత్ లెక్కించేందుకు మీరు పరిగణించాల్సిన కొన్ని ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. మీరు మీ సంపద (ఆస్తి)ని పరిగణలోకి తీసుకొని, 2.5% (1/40) రేటు ప్రకారం జకాత్ లెక్కించవచ్చు. క్రింద దశల వారీగా వివరింపడం జర్గింది:

**అంగీకరించాల్సిన సంపద:**

జకాత్ లెక్కించడానికి, ముందుగా మీరు మీకు అందుబాటులో ఉన్న సంపద (ఆస్తి)ని లెక్కించాలి. ఈ సంపదలో:

**నగదు:**

మీ దగ్గర ఉన్న నగదు (బ్యాంకు ఖాతా, నగదు నిల్వలు మొదలైనవి).

బంగారం మరియు వెండి: మీరు కలిగి ఉన్న బంగారం, వెండి, ఆభూషణాలు, లేదా వీటి విలువ.వాణిజ్య వస్తువులు: మీరు వ్యాపారంలో ఉపయోగిస్తున్న లేదా అమ్మే వస్తువులు (ఉదా: వ్యాపార ఆస్తులు).నైతిక ఆస్తులు: మీకు ఉండే ఇతర ఆస్తులు, లెక్కించడానికి విలువైనవి (ఉదా: మీరు నివసించే ఇల్లు కాకుండ అదనపు ఇండ్ల మరియు మడిగల కిరాయిలు వగైరా).

జకాత్ తీయడానికి అర్హుల ను నిసాబ్ గల వారు అంటారు




**"నిసాబ్" స్థాయి నిర్ధారణ:**

నిసాబ్ స్థాయి అనేది జకాత్ తీయడానికి కనీస సంపద మోతాదు. ప్రస్తుతం, 87.48 గ్రాముల బంగారం లేదా 612.36 గ్రాముల వెండి విలువని నిసాబ్ స్థాయి గా తీసుకుంటారు.

**ఒక సంవత్సరానికి సంపద నిలిపివేయడం:**

ఒక వ్యక్తి సంపద యొక్క "నిసాబ్" స్థాయిని చేరిన తర్వాత, ఒక పూర్తి హిజ్రీ సంవత్సరానికి (354 రోజులు) వారి సంపద నిలిపి ఉంచాలి. ఈ కాలానికీ జకాత్ తీసుకోవాలి.జకాత్ లెక్కింపు: అంతేకాకుండా, మీరు 2.5% (1/40) రేటు ప్రకారం జకాత్ లెక్కించాలి.

**జకాత్ లెక్కించేందుకు దశలు:**

మీ సంపదను సమకూర్చండి:

ఉదా: నగదు: ?50,000 బంగారం: 100 గ్రాములు ఐ ?7,000(ఒక గ్రాము విలువ జకాత్ లెక్క వేసే రోజు నాటికి)]: 7,00,000 వ్యాపార వస్తువులు: ?1,00,000

మొత్తం సంపద: 50,000 + 7,00,000 + 1,00,000 = 8,50,000

2.5% జకాత్ లెక్కించండి:

8,50,000 × 0.025 R 21,250

అంటే, మీరు చెల్లించాల్సిన జకాత్ ?21,250.ఎలాంటి ఆస్తులు జకాత్ లో లెక్కించరాదు: ఆవసర వస్తువులు: మీకు అవసరమైన వసతులు (ఇంటి స్థలం, వాహనాలు) జకాత్ లో లెక్కించవద్దు.బ్యాంకు ఖాతాలు: మీరు ఉన్న బ్యాంకు ఖాతాలో ఉన్న మొత్తం కూడా జకాత్ లెక్కన వస్తుంది.జకాత్ ను సరిగ్గా లెక్కించడం చాలా ముఖ్యం. మీరు 2.5% మీ సంపదలోని "నిసాబ్" స్థాయి పై అందుబాటులో ఉన్న మొత్తం మీద జకాత్ ఇవ్వాలి.

**జకాత్ ( ధర్మదానం) తీసుకోవడానికి అర్హులు ఎవరు ..ఫకీర్ (అతి పేదవారు)**

వీరికి ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోవడానికి సాధ్యం కాదు.మిస్కీన్ (పేదవారు) వీరికి కొంత మేరకు ఆదాయం ఉండవచ్చు, కానీ అది తీరికలేని పరిస్థితిలో ఉంటుంది.

**(బానిసల విముక్తి కోసం)**

బానిసలను విముక్తి చేయడానికి ఉపయోగించబడుతుంది.

ఋణాలలో ఉన్నవారు తీవ్రమైన ఋణాల కారణంగా బాధపడుతున్నవారు.

**(ముసాఫిర్ (ప్రయాణికుడు)**

ప్రయాణంలో ఉన్నవారు, వారికి ఆర్థిక సహాయం అవసరం. ఈ వర్గాలకు చెందినవారికి జకాత్ ఇవ్వడం ద్వారా సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించడం మరియు సామాజిక న్యాయాన్ని నెలకొల్పడం ఇస్లాం మతం యొక్క ప్రధాన లక్ష్యం.!



**మహమ్మద్ అబ్దుల్ భారీ ఫరూకి**

బిఎస్సీ, ఎం ఏ, ఎల్.ఎల్.బి, ఉస్మానియా

# ఎంపీ, ఎమ్మెల్యేల చిత్రపటానికి పాలాభిషేకం

మందమర్రి మార్చి 6: వార్త మిర్రర్ ప్రతినిధి : కాజీపేట - బల్లార్షా వెళ్లే రైలును పునః ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రైలును పునః ప్రారంభం కావడానికి కృషిచేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ల చిత్రపటానికి గురువారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ, కరోనా సమయంలో కాజీపేట నుండి బల్లార్షాకు వెళ్లే రైలును రద్దు చేయగా, గత బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం వల్ల కరోనా అనంతరం సైతం రైలు పునః ప్రారంభం కాలేదని తెలిపారు. దీంతో ప్రయాణికులు, వ్యాపారస్తులు, కార్మికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సమస్యను పరిష్కారానికి పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు గత ఐదు నెలల నుండి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులతో పలు మార్లు సమావేశమై, రైలు పునః ప్రారంభించాలని కోరారు. స్పందించిన రైల్వే శాఖ కాజీపేట-బల్లార్షా వెళ్లే రైలు పునః ప్రారంభించడంతో, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తురని తెలిపారు. పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వల్లనే రైలు పునః ప్రారంభం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ ల హయాంలో పెద్దపల్లి పార్లమెంట్, చెన్నూరు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధితో ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కార్యదర్శి బియ్యపు రవి కిరణ్, పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు రామసాని సురేందర్, పానుగంటి లక్ష్మణ్, ధనుక్ రాజేష్,చోటు, గణేష్, మహేష్, జీవన్, రాజేష్, చింటూ, శేఖర్, శ్రీనివాస్, సుజిత్, ఆశ్రాఫ్, సాత్విక్ లు పాల్గొన్నారు.





# 'పాలమూరు' అంచనాల పెంపు

### రూ.416 కోట్ల నుంచి రూ.780 కోట్లకు పెరిగిన ప్యాకేజీ-3 అంచనాలు

### ఆమోదించిన మంత్రివర్గం


హైదరాబాద్: పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్యాకేజీ%-%3 కింద నార్లాపూర్ రిజర్వాయర్, ఏదుల రిజర్వాయర్ మధ్య 8.32 కి.మీ.ల ఓపెన్ కాల్వ నిర్మాణం పనుల అంచనాల పెంపు ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. అంచనాలను రూ.416.1 కోట్ల నుంచి రూ.780.63 కోట్లకు సవరించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్ఎస్ ఘన్‌పూర్ రిజర్వాయర్ ప్రధాన కాల్వను 12.65%-% 31.2 కి.మీ.ల మధ్య రూ.148.76 కోట్ల అంచనాలతో లైనింగ్ చేసేందుకు గతంలో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రివర్గం ఆమోదించింది. రూ.153 కోట్లతో రొల్లవాగు చెరువు సామర్థ్యం పెంపు పనులకు కూడా ఓకే చెప్పింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన గంధమల్ల రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.41 టీఎంసీలకు తగ్గిస్తూ, ఆ మేరకు రూ.574.56 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతిచ్చింది. గతంలో ఈ పనులను రూ.860.25 కోట్లతో చేపట్టేందుకు పరిపాలనపర అనుమతులివ్వగా, రిజర్వాయర్ సామర్థ్యం పెంపును వ్యతిరేకిస్తూ స్థానికులు ఆందోళనకు దిగారు. దీంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుంది. తొలుత ఈ రిజర్వాయర్‌ను 9.8 టీఎంసీల సామర్థ్యంతో ప్రతిపాదించగా, ఆ తర్వాత 4.8 టీఎంసీలకు, తాజాగా 1.41 టీఎంసీలకు తగ్గించారు.

**సీతారామపై మంత్రుల మధ్య సంవాదం !**

సీతారామ ఎత్తిపోతల పథకం%-%సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్టు అంచనాలు సవరించే అంశంపై ఇద్దరు మంత్రుల మధ్య సంవాదం జరిగినట్టు తెలిసింది. ప్రాజెక్టు అంచనాలను రూ.13,057 కోట్ల నుంచి రూ.19,324 కోట్లకు పెంచాలనే ప్రతిపాదనలపై వాడీవేడి చర్చ జరిగింది. దీంతో ఈ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించకుండా, రాష్ట్ర ఆర్థిక శాఖ పరిశీలనకు పంపాలని నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో దీనిని రాజీవ్‌సాగర్/ఇందిరాసాగర్ ప్రాజెక్టుగా ప్రతిపా దించగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టుగా రీ ఇంజనీరింగ్ చేసిందంటూ ఓ మంత్రి తప్పుబట్టినట్టు తెలిసింది. 67.5 టీఎంసీల గోదావరి జలాలను తరలించి ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 4.15 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 3.89 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం చేపట్టిన ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిన నేపథ్యంలో మళ్లీ పాత పథకాల ప్రస్తావన అనవసరమని మరో మంత్రి బదులిచ్చినట్టు సమాచారం. ఈ ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘంలోని టెక్నికల్ అడ్వైయిజరీ కమిటీ నుంచి అనుమతుల కోసం చేస్తున్న ప్రయత్నాలు చివరి దశలో ఉన్నాయని, మళ్లీ పాత ప్రాజెక్టులను తెరపైకి తెచ్చి సమస్యను జటిలం చేయవద్దంటూ అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. రూ.7,926.14 కోట్ల అంచనాలతో సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి 2016 ఫిబ్రవరి 18న గత ప్రభుత్వం పరిపాలనపర అనుమతులు జారీ చేయగా, 2018లో అంచనాలను రూ.13,057 కోట్లకు పెంచింది.

# సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది: సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టూడెంట్ మిత్ర (కెరియర్ గైడెన్స్ బుక్ లైట్) పుస్తకాల అందజేత







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భవనగిరి మండలం లోని 10 వ తరగతి విద్యార్థులకు అనంతారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ మిత్ర (కెరియర్ గైడెన్స్ బుక్ లైట్) పుస్తకాలను తన సొంత ఖర్చులతో పంపిణీ చేసిన, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత, సంస్కారం, మానవతా విలువలను కూడా నేర్పించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విధ్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసు కురావాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల్లో రాణించడం వల్ల విద్య ఉద్యోగాల్లో వారికి మొదటి ప్రాధాన్యం లభిస్తుందన్నారు తెలిపారు, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాగా ( ఆర్ ఎస్ కె )ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, హెచ్ఎం సిహెచ్ రంగరాజన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి లావణ్య, ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు